క్లుప్తంగా

నేడు విద్యుత్ వినియోగదారుల ప్రజావేదిక

అశ్వాపురం: మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో నేడు విద్యుత్ వినియోగదారుల ప్రజావేదిక నిర్వహించను న్నట్లు చైర్‌పర్సన్ వేణుగోపాలచారి మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేదికలో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ల మార్పడం, లోవోల్టేజీ, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అద నపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సం బంధించి విద్యుత్ వినియోగదారులు రాతపూ ర్వకంగా ఫిర్యాదులు అందించవచ్చన్నారు. బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

మణుగూరురూరల్: ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో నేడు బుధవారం నుంచి పరీక్ష కేం ద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని మణుగూరు డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సబ్ డివిజన్ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నం దున పరీక్ష కేంద్రాల సమీపంలో 500మీటర్ల మేర ప్రజలెవ్వరూ గుమ్మిగూడి ఉండకూడదని సూచించారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని, హాల్‌టిక్కెట్‌ను వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేం ద్రం లోపలికి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరిక రాలు అనుమతించబడవని తెలిపారు. సెల్ ఫోన్లు వాడకూడదని సూచించారు.

సీతారామ నీటిని వాగుల్లోకి మళ్లించండి

ములకలపల్లి: సీతారామ ప్రాజెక్ట్ గోదావరి జలాలను వాగుల్లోకి మళ్లించి, సాగు భూము లకు నీరందేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేం ద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మండలకమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లా డారు. వేసవి సమీపించక ముందే వాగుల్లో నీరు ఎండిపోయిందని, దీంతో సాగునీరులేక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఎం మండల కార్యద ర్శి ముదిగొండ రాంబాబు, వర్సాచ శ్రీరాము లు, మంచాల సారయ్య, గోపగాని లక్ష్మీనర్సు, బైరు ప్రసాద్, నిమ్మల మధు, కీసరి వెంక ట్రావు, కృష్ణ, రాఘవయ్య పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

అశ్వారావుపేటరూరల్: వివిధ రంగాల్లో పని చేసే అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఈ నెల 6వ తేదీన జిల్లా కలె క్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని మంగళ వారం అశ్వారావుపేటలో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కార్మికుల వేతనాల జీవోను ప్రతి ఐదే ళ్లకు ఒకసారి సవరించాల్సి ఉందని, కానీ వేత నాలు పెంచడం లేదన్నారు. కేసుపాక నరసిం హారావు, అశోక్, రాంబాబు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: భద్రాచలం గ్రామపం చాయతీ కార్మికులకు మూడు నెలల వేత నాలను వెంటనే విడుదల చేయాలని, కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన జన రల్ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కార్మికులు శ్రీనివాస్, సాయి, చెన్నకే శవులు, అనసూయ, సుశీల, రజినీకాంత్, గుర వమ్మ, వెంకటమ్మ, రామకృష్ణ పాల్గొన్నారు.

టెండర్లు నిర్వహించాలి

గుండాల: గిరిజనుల రెండో పంటగా భావించే తునికాకు సేకరణలో భాగంగా టెండర్లు నిర్వ హించాలని, సమయం దాటిపోక ముందే ప్రూనింగ్ పనులు చేపట్టాలని న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. తునికాకు టెం డర్లు నిర్వహించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వ ర్యంలో మంగళవారం గుండాల, కాచనపల్లి అటవీశాఖ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వ హించి, రేంజర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ సర్పంచ్ పూనెం రంగన్న, ఈసం క్రిష్ణ, పెంట న్న, యాసారపు వెంకన్న, లాలు, అరెం నరేష్, పాయం నాగేశ్వరావు, మాదాల అశోక్, ఉపేం దర్, యనగంటి రమేష్, ఎల్లయ్య, పూనెం సత్యం, అటికం శేఖర్, మల్లయ్య, లక్ష్మయ్య, సంపత్, నాగరాజు పాల్గొన్నారు.

సీపీఐ సమావేశం..

అశ్వారావుపేటరూరల్: తునికాకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం(బీకేఎంయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. సకాలంలో టెండర్లు పిలిచి, ప్రూనింగ్ పనులు చేపట్టాలని కోరారు. సమావే శంలో పార్టీ నాయకులు ఎస్‌డీ సలీం, గద్ద సూర్య కుమారి, షేక్ ర సూల్‌బీ పాల్గొన్నారు.

ప్రక్షాళన అనివార్యం

- వివాదాస్పదంగా 'పేట' పోలీస్ స్టేషన్
- సిబ్బందిపై అవినీతి ఆరోపణలు
- మహిళలు మాయమైనా పట్టింపు లేదు..



అశ్వారావుపేట పోలీస్ స్టేషన్

అశ్వారావుపేట: అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఏం జరుగుతోంది? పోలీస్ స్టేషన్‌కు సమస్యలతో వచ్చే వారి నుంచి భారీగా అనధికార పన్ను విధిం చడం తప్ప ఇక్కడ ఎలాంటి న్యాయం జరగడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ ఆత్మహత్యకు పాల్పడిన శ్రీను ఉదంతం నుంచి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ మరింత విమర్శలకు గురవుతోంది.

ఆరోపణలు ఎన్నో..

అశ్వారావుపేటలో పనిచేసేందుకు పోలీస్ సిబ్బంది ఆసక్తి చూపడం లేదు. వచ్చిన వారు కొంత కాలానికే జిల్లా కార్యాలయానికి అటాచ్ అవుతు న్నారు అంటే వీరి పనితీరు ఎలా ఉందో అర్థం చేసు కోవచ్చు. పేకాట నిర్వహణ, బెట్టింగ్, పశువుల అక్రమ రవాణా.. ఇలా అన్ని అవినీతి కార్యకలాపా లకు ఇక్కడి పోలీసులు ఇనుమతులు ఇచ్చేస్తున్నా రనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిరిగి వారినే ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలున్నాయి.

అవినీతి మరకల్లో మచ్చుకు కొన్ని..

- ఇసుక ట్రాక్టర్లపై ప్రభుత్వం నిషేధం విధించక ముందు.. పోలీసులు కేవలం 28 ట్రాక్టర్లే ఇసుక అక్రమ రవాణా చేయాలని హుకుం జారీ చేసి నట్లు, దానికి రేటు నిర్ణయించినట్లు సమాచారం.
- బెట్టింగ్ నిర్వహించే వారి ఏసీ కార్లలో పోలీస్ సిబ్బంది ఊర్లు తిరిగొచ్చినట్లు తెలిసింది. మళ్లీ వాళ్లనే కొడుతుంటే.. ఇద్దరిలో ఒకడు పోలీస్ స్టేషన్ నుంచి పరారై ఓ ప్రైవేటు ఆస్పత్రిలో భయా నికి బీపీ డౌన్ అయితే ఇంజక్షన్ చేయించుకున్నట్లు తెలిసింది.
- ఓ సీనియర్ నాయకుడు, కాంట్రాక్టర్‌ను జీపు రిపేరు పేరుతో నెల రోజులు వేధించి రూ.50 వేలు వసూలు చేశారట.
- కావడిగుండ్ల అటవీప్రాంతంలో పేకాట ఆడు తున్న పొరుగు రాష్ట్రం వాళ్లనుంచి రూ.లక్ష వసూ లు చేసి ఇంకా కావాలని చితకబాదారని తెలిసింది. ఆ పంచాయితీ ఇంకా నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఓ ఫార్చునర్.. ఓ కియా.. ఓ క్రిస్టా కారు అప్పుడప్పుడూ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెళ్తుంటాయని చెబుతారు.
- అశ్వారావుపేటలో పేకాట నిర్వహణకు నెలకు రూ.40వేలు తీసుకుని అనుమతి ఇచ్చారట.. విషయం తెలుసుకున్న సీఐ దాడి చేసి ఆరుగురిని పట్టుకున్నారు.
- నారంవారిగూడెం గ్రామానికి చెందిన కలపాల నాగరాజు అనే యువకుడిని ఓ ఎస్‌ఐ ప్రైవేటు డెన్ లో కొట్టినట్లు.. కరెంట్ షాక్ ఇచ్చినట్లు సెమా చారం. అతడు ఇంకా కోలుకోలేదు.

ఇద్దరు ఎస్సైల లొల్లితో..

అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్‌కు ఇద్దరు ఎస్‌ఐలు ఉన్నందునే పోలీసులపై వరుసగా ఆరోపణలు బయటకు వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో ఇక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ అదనపు ఎస్‌ఐ తిరిగి రావ డంతో ఇద్దరి మధ్య పొసగటం లేదని.. దీం తో ఇంటి గుట్టు బయటకు పొక్కుతోందని తెలుస్తోంది. ఒకరి తప్పిదాన్ని మరొక అధికారి వర్గీయులైన సిబ్బందే బయటకు చేరవేస్తున్నట్లు తెలుస్తోంది.

- ఓ రోజు అర్ధరాత్రి నారాయణపురం గ్రామంలో తిరునాళ్ల సందర్భంలో రూ.17వేలు సెటిల్‌మెంట్. ఇక్కడ ఓ కానిస్టేబుల్ సాటి సిబ్బంది, ఏఎస్‌ఐ ఫోన్‌పే నుంచి నగదు తన ఖాతాకు తరలించేశాడు. అయినా చర్యల్లేవ్.
- మండలంలోని వినాయకపురంలో ఓ వివాహిత, అశ్వారావుపేటలో మరో వివాహిత అదృశ్యం అయ్యారు. వారి బంధువులు ఎంత వేడుకున్నా కేసు నమోదు చేయడానికి తాత్సారం చేశారు.

విచారణలో పురోగతి శూన్యం. ఇసుక, మట్టి, పశు వుల లారీలు, కోడి పుంజుల మీద ఉన్న ధ్యాస తప్పిపోయిన మహిళల ఆచూకీపై లేదని ఆరోప ణలున్నాయి.

ఇతర ప్రాంతాల్లో సక్రమంగా పని చేయని సిబ్బందిని పనిష్మెంట్ సెంటర్‌గా అశ్వారావుపేట కు పంపుతున్నారని.. అయినా వారి పాత వైఖరి మారడంలేదని సిబ్బందే చెప్పుకుంటున్నారు. ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న అశ్వారావు పేట పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేయాలని స్థానికు లు కోరుతున్నారు.

సబ్ డివిజనే పరిష్కారమా?

అశ్వారావుపేటలో పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ప్రతిపాదన ఉంది. సబ్‌డివిజన్‌గా వస్తే ఏఎస్పీ, డీఎస్పీ స్థాయి ఉద్యోగి పర్యవేక్షణలో అశ్వారావు పేట మున్సిపాలిటీ ఉంటుంది. దీంతో కింది స్థాయి సిబ్బంది ఉద్యోగధర్మాన్ని సక్రమంగా నిర్వ హిస్తారని.. అవినీతి ఆరోపణలకు తావు లేకుండా ఉంటుందని అభిప్రాయాలు.. సూచనలు గతం నుంచి వినిపిస్తున్నాయి. కానీ ప్రతిపాదన అలాగే ఉండిపోయింది.

సబ్‌డివిజన్ ఏర్పాటు విషయంలో పాలకులు, అధికారులు ఏకాభిప్రాయానికి రాక.. అశ్వారావుపే టలో కాదు.. దమ్మపేటలో కార్యాలయం ఏర్పాటు చేయాలని ఓ ప్రతిపాదన తీసుకురావడంతో పోలీస్ సబ్ డివిజన్ ప్రతిపాదన అటకెక్కినట్లయిం ది. పాలకులు, అధికారులు చర్యలు తీసుకుని సబ్ డివిజన్ ఏర్పాటు చేస్తే సిబ్బంది క్రమశిక్షణతో పని చేసే అవకాశాలున్నాయి.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్



అశ్వాపురం: కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ స్వర్ణలత

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని సున్నం బట్టి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సున్నం బట్టి, పెదవాగు ప్రాజెక్ట్, అనంతారం, అశ్వారావు పేటలోని 8, 9, 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. పరీక్షలంటే భయం వీడి, పరీక్షలపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తాము ఉద్యోగాలు పొందడానికి ఏ విధంగా కృషి చేశారో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో దమ్మ పేట ఏటీడీఓ చంద్రమోహన్, తహసీల్దార్ వనం కృ ష్ణ ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఐటీడీఏ డీఈ బాపనయ్య, ఏఈఈ ప్రసాద్, హెచ్‌ఎంలు రాంబాబు, సుశీల, బావసింగ్, అరుణకుమారి, ఉపాధ్యాయులు కెచ్చెల మాధవరెడ్డి పాల్గొన్నారు.

అశ్వాపురం: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తహసీల్దార్ స్వర్ణలత అన్నారు. మండల పరిధిలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు కావాల్సిన వివిధ రకాల నైపుణ్యా లను కెరియర్‌కు అవసరమైన సలహాలు, సూచన లు ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వర్ణలత మాట్లాడారు. కార్యక్రమంలో అశ్వాపురం ఎస్సై తిరుపతిరావు, వైద్యాధికారి సంకీర్తన, ఎఫ్‌ఆర్‌ఓ రమేష్, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం చందు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌తో పోటీతత్వం

గుండాల: విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సృ జనాత్మకతను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడుతాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అజిత్, మాజీ జిల్లా నాయకుడు వాగబోయిన రమేష్‌లు అన్నారు. మం డల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళ వారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పరీక్షలో గెలుపొందిన విజేత లకు మొదటి బహుమతిగా రూ. 5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేల నగదుతో పాటు, షీల్డ్‌లను స్థానిక వ్యాపార వేత్త మానాల వెంకటేశ్వర్లు అందించారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు ప్రగతి విద్యా లయం కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం పెన్నులు అందించారు. గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సత్య నారాయణ, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె.షాహెద్, గద్దం శ్రీనివాస్, సమ్మయ్య, విన య్, నాసీర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మానాల శ్రావణ్, నాగరాజు, రాంబాబు పాల్గొన్నారు.

లైన్‌మెన్ల సేవలు వెలకట్టలేనివి..

విద్యుత్ లైన్‌మెన్ దివస్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. లైన్‌మెన్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మెమెంటోలు, సర్టిఫికెట్లను అందిం చారు. అధికారులు మాట్లాడుతూ.. రాత్రనక, పగలనక విద్యుత్ లైన్‌మెన్‌లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. విద్యుత్ శాఖలో వారు పునాది వంటివారని అభివర్ణించారు. రానున్న కాలంలో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. – సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంఅర్బన్: లైన్‌మెన్లను సన్మానిస్తున్న విద్యుత్ అధికారులు



దమ్మపేట: లైన్‌మెన్ దివస్‌లో పాల్గొన్న ఎస్ఈ, డీఈ, ఏడీఈ, ఏఈలు, లైన్‌మెన్‌లు



బూర్గంపాడు: లైన్‌మెన్ దివస్‌లో మాట్లాడుతున్న డీఈ జీవన్‌కుమార్

పొదెంకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

దుమ్ముగూడెం: తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొ రేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్యకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని టీపీసీసీ మీడి యా–కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ పార్టీలో గత 35 సంవత్సరాలుగా కొనసాగుతూ.. పార్టీ ఫిరాయింపు లేకుండా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడిన నాయకుడు పొదెం అని, ఆయనను ఎమ్మె ల్సీతో గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

హుండీ లెక్కింపు

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): మండలకేం ద్రం అన్నపురెడ్డిపల్లిలోని భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కించారు. స్వామివారికి కానుకల రూపంలో రూ.3,43,340లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇన్‌చార్జ్ మేనేజర్ పీవీ రమ ణ తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలను పుర స్కరించుకుని నిర్వహించిన స్టాల్స్ వేలంపా టలు, దర్శనం టికెట్లు కలుపుకుని మొత్తం రూ.9,03,504ల ఆదాయం సమకూరినట్లు మేనేజర్ రమణ వివరించారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పి.బేల్‌సింగ్ పాల్గొన్నారు.

హెల్మెట్‌పై అవగాహన

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలోని ఆర్టీఏ ఆఫీస్‌లో మంగళవారం రోడ్డు భద్రత ఉత్స వాలను నిర్వహించారు. మోటార్ వెహికల్ అధికారి వెంకట పుల్లయ్య వాహనదారులకు హెల్మెట్, సీట్ బెల్ట్, ఇతర భద్రతా నియమా లను వివరించారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్స్ తదితర వాహన సంబంధిత కాగితాలన్నీ దగ్గర ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు.

ముత్యాలమ్మ పండుగ

దుమ్ముగూడెం: మండలంలోని పెద్దకమా లాపురం గ్రామంలో తరతరాల నుంచి ఆదివాసీ సంప్రదాయలతో నిర్వహించే ముత్యాలమ్మ పండుగను గ్రామస్తులు మంగళ వారం జరుపుకున్నారు. గ్రామ పెద్దలు పూజారి గొంది సోమయ్య ఆధ్వర్యంలో చేప ట్టిన ఈ పండుగ కార్యక్రమంలో ప్రజలంతా ఆనందోత్సవాలతో పాల్గొన్నారు. గ్రామ పటేల్ గొంది కన్నయ్య, పెద్దలు బండారి భద్రయ్య, వాసం రామకుమార్, కంగాల రాంబాబు, పూనెం సురేష్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కమిషనర్‌కు ప్రసాదం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణానికి చెం దిన ఐటీసీ కాంట్రాక్టర్ గాదె భాస్కర్‌రావు మం గళవారం తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ శరత్‌ను హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి భద్రాచలం రామయ్య ప్రతిమతో పాటు ప్రసా దాన్ని అందించారు. కాగా శరత్ భద్రాచలం ఐటీడీఏ పీఓగా ఉన్న సమయంలో తీసుకున్న సంస్కరణలను భాస్కర్‌రావు శరత్‌కు గుర్తుచే శారు. కార్యక్రమంలో గాదె కొండారెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీ

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను మంగళవారం భద్రాచలం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ చైతన్య, డిప్యూటీ డెమో మహ్మద్ ఫైజ్ మోహినుద్దీన్‌లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లా డుతూ.. స్కానింగ్ సెంటర్లలోని ఎఫ్ ఫాంపై ఆడిట్ నిర్వహించినట్లు, ఆస్పత్రి రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. అర్హత కలిగిన వైద్యులే చికిత్స అందించాలని, అనుమతులు లేని ఆస్పత్రు లు, ల్యాబులు, స్కానింగ్ సెంటర్లను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెంటర్లలో తప్పనిసరిగా డ్రెస్ కోడ్‌తో పాటు రికార్డులను మెయింటెన్ చేస్తూ, ఎఫ్ ఫార్మ్ తప్పనిస రిగా ఆన్‌లైన్ చేయాలని సూచించారు.



రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

తహసీల్ వద్ద చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభిస్తున్న కలెక్టర్ పాటిల్

మణుగూరురూరల్: వివిధ పనులపై తహసీల్‌కు వచ్చే ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసు కోవాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. తహసీల్ ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహార్తి తీరేలా రెవెన్యూ అధికారులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఉద్యోగు లు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి..

మణుగూరుటౌన్: బీటీపీఎస్ నిర్మాణంలో భూము లు కోల్పోయిన గిరిజన రైతులకు న్యాయం చేయా లని మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్, ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జాతీయ అధ్యక్షుడు చందా లింగయ్య దొర కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ను కోరారు. ఈ సందర్భంగా తహసీల్‌లో ఆయన కలె క్టర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నాయ కులు పూనెం జయగోపాల్, చిడెం నాగేశ్వరరావు, కుంజా వెంకటరమణ, గొగ్గల ఆర్కె దొర, మడి గౌతమి, ఏనిక ఉషారాణి, పూణెం విజయలక్ష్మి, కుంజా ఆదిలక్ష్మి, పొడెం నర్సమ్మ పాల్గొన్నారు.

నీటి కొరత రానివ్వొద్దు

మణుగూరురూరల్: మున్సిపాలిటీ ప్రాంతాల్లో నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మున్సిపా లిటీ అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని చినరాయిగూడెం లిఫ్ట్ ఇరిగేషన్‌ను మం గళవారం ఆయన సందర్శించి మరమ్మతులకు గురైన మోటార్లను పరిశీలించారు. గోదావరినీటిని వెలికితీసే పెద్ద మోటార్ల పని తీరుపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోదావరిలో నీటి సామర్థ్యాన్ని సైతం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోటార్ల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో పెట్టు కుని మున్సిపాలిటీ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సంధ్య, అనిల్, కాంగ్రెస్ పట్టణ, మం డల అధ్యక్షులు శివసైదులు, పీరినాకి నవీన్, నియో జకవర్గ యూత్ అధ్యక్షుడు తరుణ్‌రెడ్డి, నీలకంఠేశ్వ రస్వామి ఆలయ చైర్మన్ కూచిపూడిబాబు, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మోటార్ల పని తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ఆర్థిక సాయం



బాధితుడిని పరామర్శిస్తున్న మిత్రులు

చర్ల: మండలంలోని ఉంజుపల్లి గ్రామంలో ఉం టున్న ఇర్పా ముత్తయ్య ఇళ్లు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోగా.. 1990–91 బ్యాచ్ పదో తరగతి బాల్యమిత్రులు ఆర్థిక సాయం అందించారు. మంగళవారం ముత్తయ్య కుటుం బాన్ని పరామర్శించి రూ.25వేలను అందించారు. సాయం అందించిన వారిలో బాల్యమిత్రులు పున్నం రామకృష్ణ, సత్యనారాయణ, హర్షవర్దన్, వందే త్రీమూర్తులు, గుంటుపల్లి రవి, కొంగూరు వెంకటేశ్వర్లు, తడికల రాజు, దోమల రాజేశ్వరి, శమంతకమణి తదితరులున్నారు.

దేవతామూర్తుల ఊరేగింపు

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 9న విగ్రహ ప్రతిష్ఠ సం దర్భంగా మంగళవారం దేవతామూర్తుల ఊరేగిం పు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో వీధుల్లో దేవతామూర్తుల శోభాయాత్రలో భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి రూ.25లక్షలు విరాళం అందజే సిన ఎన్‌ఆర్‌ఐ కందిమళ్ల సత్యనారాయణరెడ్డి గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి, ఎన్‌ఆర్‌ఐ కందిమళ్ల సత్యనారాయణరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామస్తు లు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఆశా డే

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్‌ప్ర కాష్ మాట్లాడుతూ.. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్ర త్తలపై ప్రజలను అవగాహన కల్పించాలని ఆశావ ర్కర్‌లకు సూచించారు.

దుప్పట్లు అందజేత



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్సై, ఫౌండేషన్ సభ్యులు

కరకగూడెం: 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికిం ద్రాబాద్' సభ్యుడు, కరకగూడెం గ్రామీణ వైద్యుడు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో మండలంలోని అం గోరుగూడెం వలస ఆదివాసీ గ్రామంలో మంగళ వారం దుప్పట్లు పంపిణీ చేశారు. వాటిని గ్రామం లోని 50 కుటుంబాల వారికి స్థానిక ఎస్సై చేతుల మీదుగా అందజేశారు. ఏజెన్సీలో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ వారి సేవలు ఎస్సై అభినందించారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

నేటి నుంచి జరగనున్న ఇంటర్ సార్వత్రిక పరీక్ష లకు ఆయా కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స కేంద్రాలు వంటివి ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లు ఏ మేరకు ఉన్నాయో పరిశీలించేందుకు మంగళవారం అధికారులు పరీక్ష కేంద్రాలను సంద ర్శించారు. మరోవైపు, పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే పరీక్ష కేం ద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు ప్రక టించగా.. ఆ మేరకు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. – సాక్షి నెట్‌వర్క్



దుమ్ముగూడెం: పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అశోక్‌కుమార్



అశ్వారావుపేటరూరల్: జూనియర్ కళాశాల కేంద్రంలో హాల్‌టికెట్ నంబర్లు వేస్తూ..



అశ్వారావుపేటరూరల్: పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్సై యయాతి రాజు